
సాక్షి
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు

శనివారం ׀ 6 ׀ ఏప్రిల్ ׀ 2024



సోమశిలలో 9.24 టీఎంసీలు

సోమశిల: సోమశిల జలాశయంలో శుక్రవారం సాయంత్రానికి 9.24 టీఎంసీల నీరు నిల్వ ఉంది. వివిధ కాలువలకు 1200 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10గ్రాములు)	రూ.72,,130
22 క్యారెట్లు ఆర్నమెంట్ (1గ్రా)	రూ.6.443
3శాతం జీఎస్టీతో	రూ.6.636
నవర (8గ్రా)	రూ.53.088

వాతావరణం

గరిష్టం/కనిష్టం 39.5 /26.5

గాలిలో తేమ 68 శాతంగా శుక్రవారం నమోదైంది. ఎండ తీవ్రత శనివారం కొంతమేర పెరిగే అవకాశం ఉందని వాతావరణ అధికారులు తెలిపారు.



న్యూస్‌రీల్

జగ్జీవన్‌రామ్‌కు నివాళి



నెల్లూరు(దర్గామిట్ట): మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని నగరంలోని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

జల రవాణాలో కీలకపాత్ర



మాట్లాడుతున్న రాజన్‌బాబు

ముత్తుకూరు: జల రవాణాలో భారతదేశం అత్యంత ప్రాధాన్యాన్ని సంతరించుకుందని అదానీ కృష్ణపట్నం పోర్టు సీఓఓ రాజన్‌బాబు పేర్కొన్నారు. జాతీయ సముద్రయాన దినోత్సవాన్ని పోర్టు మెరైన్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశంలో కార్గోను 25 శాతం నుంచి 75 శాతానికి పెంచాలనే లక్ష్యంతో జల రవాణాను తీర్చిదిద్దుతున్నారని చెప్పారు. కెప్టెన్ రజిత్ గార్గ్, కెప్టెన్ సాహూ జునీద్, గణేష్‌శర్మ, రమేష్‌బాబు పాల్గొన్నారు.



జననేతా.. నీతోనే మేము

జిల్లాలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బస్సుయాత్ర నేడు

- ఘన స్వాగతం పలికేందుకు పల్లెలు సిద్ధం
- జిల్లా వ్యాప్తంగా పండగ వాతావరణం
- కావలిలో 'మేమంతా సిద్ధం' బహిరంగ సభ

సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటా వెలుగులు నింపి.. రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్తున్న తమ ప్రియతమ నేత, సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి స్వాగతం పలికేందుకు యావత్ జిల్లా ప్రజానీకం ఎదురుచూస్తోంది. బస్సుయాత్రను జిల్లాలో శనివారం కొనసాగించనున్న ఆయన్ను చూసేందుకు ప్రజలు ఉవ్విళ్లూరుతున్నారు. ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా పల్లెలు, పట్టణాల్లో పర్యటించి తమ కష్టాలను స్వయంగా గమనించి.. సీఎంగా బాధ్యతలు స్వీకరించాక వాటి పరిష్కారానికి చొరవ చూపిన జగన్‌మోహన్‌రెడ్డి మేలును ఎన్నటికీ మరువమని, రేపటి ఎన్నికల్లోనూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తమ రుణాన్ని తీర్చుకుంటామని ప్రజలు హర్షాతిరేకాల నడుమ పేర్కొంటున్నారు.

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: తమ అభిమాన నేతను దగ్గర్నుంచి చూసే భాగ్యం ఎప్పుడు కలుగుతుందాననే జిల్లా వాసుల నిరీక్షణకు తెరపడింది. బస్సుయాత్రలో భాగంగా నెల్లూరుకు విచ్చేసిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జిల్లాలో శనివారం పర్యటించనున్నారు. జననేతతో చేయి కలిపేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, సామాన్యులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు. పలు గ్రామాల మీదుగా బస్సుయాత్ర సాగనున్న తరుణంలో పల్లెల్లో ఉగాది వాతావరణం ముందే నెలకొంది. జగనన్నకు పట్టం కట్టేందుకు మేమంతా సిద్ధం అని ప్రజలు ముక్తకంఠంతో చెప్తున్నారు.

చింతారెడ్డిపాళెం నుంచి ప్రారంభం

తిరుపతి జిల్లా నాయుడుపేటలో గురువారం నిర్వహించిన మేమంతా సిద్ధం సభలో పాల్గొన్న అనంతరం నెల్లూరుకు రాత్రి ఆయన విచ్చేశారు. చింతారెడ్డిపాళెం వద్ద బస చేసిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి శనివారం ఉదయం తొమ్మిది గంటలకు బస్సు యాత్రను ప్రారంభించనున్నారు. మొత్తం 131 కిలోమీటర్ల మేర యాత్ర శనివారం సాగనుంది.

నిరంతరం ప్రజలతో మమేకం

ఓదార్పు యాత్ర.. ప్రజాసంకల్ప యాత్ర.. తాజాగా బస్సుయాత్రతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జిల్లా ప్రజలతో నిరంతరం మమేకమయ్యారు. జిల్లాలో ఆయన సందర్శించినన్ని పల్లెలను మరెవరూ సందర్శించి ఉండరంటే అతిశయోక్తి కాదు. ఆయన పర్యటన అంటేనే జిల్లా పండగ వాతావరణాన్ని సంతరించుకుంటుంది. పూల వర్షం.. హారతులు.. అశేష ప్రజాశీస్సుల నడుమ ఆయన పర్యటనలు సాగాయి.

జిల్లాపై ప్రత్యేకాభిమానం

ఓదార్పు యాత్ర మొదలుకొని ప్రతిపక్ష నేతగా.. సీఎంగా జిల్లాపై జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేకాభిమానాన్ని చూపారు. గత ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి.. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక రైతు భరోసా లాంటి బృహత్తర కార్యక్రమాన్ని జిల్లా నుంచే ఆయన ప్రారంభించారు. సంగం, నెల్లూరు బ్యారేజీలను జాతికి అంకితం చేశారు. రామాయపట్నం పోర్టుకు శంకుస్థాపన, ఏపీజెన్‌కో మూడో యూనిట్‌ను ప్రారంభించారు. తన ప్రాణస్నేహితుడు మేకపాటి గౌతమ్‌రెడ్డి అకాల మరణాన్ని జీర్ణించుకోలేక ఆయన అంత్యక్రియలకు హాజరవ్వడమే కాకుండా నెల్లూరులో నిర్వహించిన సంస్మరణ సభకూ వచ్చి ఆ కుటుంబంపై తనకున్న అభిమానాన్ని చాటి చెప్పారు.

సరికొత్త చరిత్రను లిఖించనున్నాం



మేమంతా సిద్ధం సభా వేదిక

- ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: పట్టణంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించనున్న మేమంతా సిద్ధం సభ ద్వారా సరికొత్త చరిత్రను లిఖించనున్నామని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని బైపాస్‌లో గల సర్వాయపాళెం రోడ్డు వద్ద నిర్వహించనున్న మేమంతా సిద్ధం సభ ఏర్పాట్లను శుక్రవారం పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. లక్షన్నర మంది ప్రజలు హాజరు కానున్నారని తెలిపారు. సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా.. అభివృద్ధి వేగం పుంజుకోవాలన్నా ఆయనే సీఎంగా ఉండాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారని వివరించారు. సీఎం ఆధ్వర్యంలో, పార్టీ నెల్లూరు లోక్‌సభ అభ్యర్థి విజయసాయిరెడ్డి, రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు, మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డితో కలిసి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దుతామన్నారు. నేతలు సన్నిబోయిన ప్రసాద్‌యాదవ్, కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కేతిరెడ్డి జగదీష్‌రెడ్డి, పందిటి కామరాజు, చంద్రశేఖర్‌రెడ్డి, నీలం సాయికుమార్, బీద రమేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బస్సు యాత్ర ఇలా..

చింతారెడ్డిపాళెం నుంచి బస్సు యాత్ర శనివారం ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభంకానుంది. కోవూరు క్రాస్ రోడ్డు, నున్నపుబట్టి, తిప్ప, గౌరవరం మీదుగా ఆరెస్సార్ ఇంటర్నేషనల్ స్కూల్ వద్దకు చేరుకొని అక్కడ కొద్దిసేపు భోజన విరామం ఉంటుంది. అనంతరం కావలి పరిధిలోని జాతీయ రహదారి వద్దకు చేరుకొని మధ్యాహ్నం మూడు గంటలకు నిర్వహించనున్న బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. సభ ముగిశాక ఏలూరుపాడు, ఉలవపాడు, సింగరాయకొండ క్రాస్‌రోడ్డు, ఓగూరు, కందుకూరు, పొన్నలూరు, వెంకుపాలెం మీదుగా జువ్విగుంట క్రాస్‌రోడ్డు వద్దకు చేరుకొని రాత్రి అక్కడ బస చేయనున్నారు.

ఆది నుంచి వైఎస్సార్సీపీకే సై..

- వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచే పార్టీకి జిల్లా కంచుకోటగా ఉంది.
- 2012లో జరిగిన ఉప ఎన్నికల్లో నెల్లూరు లోక్‌సభ, కోవూరు అసెంబ్లీ స్థానాల్లో పార్టీ విజయ ఢంకా మోగించింది. నెల్లూరు పార్లమెంట్ చరిత్రలోనే అత్యంత భారీ మెజార్టీ నమోదైంది.
- 2014 ఎన్నికల్లో ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని ఎంపీ సీటుతో పాటు పది నియోజకవర్గాలకు గానూ ఏడు స్థానాల్లో విజయకేతనాన్ని ఎగురవేసింది.
- అదే ఏడాదిలో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఘన విజయం సాధించింది.
- 2019లో జరిగిన ఎన్నికల్లో నెల్లూరు పార్లమెంట్ స్థానంతో పాటు పది నియోజకవర్గాల్లో తిరుగులేని విజయాన్ని నమోదు చేసుకుంది.

పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం

సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రచారానికి వస్తుండటంతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నెలకొంది. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సంపూర్ణంగా అమలు చేయడంతో ఓట్లడిగేందుకు నేతలు ప్రజల ముందుకు ధైర్యంగా వెళ్లగలుగుతున్నారు. ఈసారి మేనిఫెస్టోలో ఇచ్చే హామీలను పరిపూర్ణంగా అమలు చేయగలరనే నమ్మకం ప్రజల్లో బలంగా కనిపిస్తోంది. గత ఎన్నికలతో పోలిస్తే పార్టీ ఓటు బ్యాంక్ ఈ దఫా మరింత పెరిగే అవకాశం ఉందనే భావన రాజకీయ విశ్లేషకుల్లో వ్యక్తమవుతోంది.

చంద్రబాబు తప్పు క్షమించరానిది



బద్దెపూడి రవీంద్ర దంపతులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న విజయసాయిరెడ్డి, చిత్రంలో ఆదాల ప్రభాకర్‌రెడ్డి తదితరులు

- పింఛన్ల కోసం దివ్యాంగులు, వృద్ధుల అగచాట్లు
- వైఎస్సార్సీపీ నెల్లూరు లోక్‌సభ అభ్యర్థి విజయసాయిరెడ్డి
- పార్టీలో బద్దెపూడి రవీంద్ర దంపతుల చేరిక

నెల్లూరు(దర్గామిట్ట): వృద్ధులు, దివ్యాంగులు, ఆరోగ్యం బాగోలేని వారు తమ ఇళ్ల వద్దే పింఛన్లు పొందే అవకాశాన్ని అడ్డుకొని టీడీపీ అధినేత చంద్రబాబు క్షమించరాని తప్పిదానికి పాల్పడ్డారని వైఎస్సార్సీపీ నెల్లూరు లోక్‌సభ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి ఆరోపించారు. నెల్లూరు రూరల్‌కు చెందిన టీడీపీ సీనియర్ నేతలు బద్దెపూడి రవీంద్ర, రుక్మిణి దంపతులు విజయసాయిరెడ్డి, నెల్లూరు రూరల్ అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్సీపీలో శుక్రవారం చేరారు. రామ్మూర్తినగర్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వీరికి పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించిన అనంతరం విజయసాయిరెడ్డి మాట్లాడారు. తమ ప్రభుత్వ హయాంలో ఇంటి వద్దే పింఛన్లు పొందుతూ వారెంతో సంతోషంగా ఉండేవారని, అయితే స్వార్థ ప్రయోజనాల కోసం ఈ ప్రక్రియలో వలంటీర్లను చంద్రబాబు దూరం చేశారని మండిపడ్డారు. వలంటీర్ల కుటుంబాలు, వారి సేవలపై ఆధారపడిన ప్రజలు ఆయన్ను ఎప్పటికీ క్షమించబోరని చెప్పారు.

ప్రజలు తగిన బుద్ధి చెప్తారు

ప్రజల ఆలోచనలకు విరుద్ధంగా వ్యవహరించే చంద్రబాబుకు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తారన్నారు. టీడీపీ హయాంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడిగా బద్దెపూడి రవీంద్ర వ్యవహరించగా.. ఆయన సతీమణి రుక్మిణి రూరల్ మండల జెడ్పీటీసీగా పనిచేశారని, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న ప్రజారంజక పాలనకు ఆకర్షితులై వీరు తమ పార్టీలో చేరడంపై సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఆదాల మాట్లాడారు. పార్టీలో చేరిన వీరికి సముచిత స్థానాన్ని కల్పించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రూరల్ నియోజకవర్గంలో పార్టీ విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని బద్దెపూడి రవీంద్ర పేర్కొన్నారు. అనంతరం మేమంతా సిద్ధం సభపై విలేకరుల ప్రశ్నలకు విజయసాయిరెడ్డి బదులిచ్చారు. ప్రజలు, నేతలను శనివారం ఉదయం తొమ్మిది గంటల నుంచి సీఎం కలవనున్నారని చెప్పారు. మార్గమధ్యలో ఏర్పాటు చేసిన స్వాగత పాయింట్ల వద్ద ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించనున్నారని తెలిపారు. కావలిలో నిర్వహించే మేమంతా సిద్ధం సభ సాయంత్రం ఆరు గంటలకు ముగియనుందని పేర్కొన్నారు. మేయర్ స్రవంతి, మలిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మలిరెడ్డి కోటారెడ్డి, మాళెం సుధీర్‌కుమార్‌రెడ్డి, మల్లు సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరి టీడీపీలో కాకర్ల

- మీ అవసరం మాకు లేదు
- బొల్లినేని అనుచరులపై సునీల్ ఫైర్
- అవమానంతో రగిలిపోతున్న వర్గీయులు
- భవిష్యత్తు కార్యాచరణపై త్వరలో వెంకటరామారావు నిర్ణయం

నియోజకవర్గ టీడీపీ రాజకీయాల్లో కాకర్ల సురేష్ వర్గం అగ్గికి ఆజ్యం పోస్తోంది. గెలుపు అవకాశాలు అంతంతమాత్రంగా ఉన్న తరుణంలోనూ రెచ్చగొట్టే వ్యాఖ్యలతో విభేదాలను మరింత రాజేస్తున్నారు. తాజాగా చోటుచేసుకున్న పరిణామాలతో మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు తీవ్ర అవమానంతో రగిలిపోతున్నారు. తన భవిష్యత్తు కార్యాచరణపై త్వరలో ఆయన నిర్ణయం తీసుకోనున్నారని తెలుస్తోంది.

ఉదయగిరి: నియోజకవర్గంలో టీడీపీ నేతల మధ్య ఇప్పటివరకు నివురుగప్పిన నిప్పులా ఉన్న విభేదాలు.. శుక్రవారం జరిగిన ఘటనతో మరోసారి బయటపడ్డాయి. వింజమూరులోని కాకర్ల సురేష్ క్యాంప్ కార్యాలయం తాజా ఘటనకు వేదికైంది. 'బొల్లినేని దయాదాక్షిణ్యాలు మాకు అవసరం లేదు.. ఎలా గెలవాలో మాకు బాగా తెలుసు.. ఆయన అవసరం లేదు.. మమ్మల్ని ఎలా ఓడిస్తారో చూస్తాం' అంటూ ఆయన అనుచరులపై కాకర్ల సురేష్ సోదరుడు సునీల్ ఫైరయ్యారు. ఊహించని ఈ పరిణామంతో కంగుతిన్న వారు తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న బొల్లినేని వెంకటరామారావు తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధమయ్యారు. తన ముఖ్య అనుచరులతో ఈ విషయమై చర్చించిన ఆయన కాకర్ల విజయానికి సహకరించొద్దని వారికి చెప్పారని సమాచారం.

కుదరని సఖ్యత

వాస్తవానికి ఉదయగిరి టీడీపీ సీటును మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు ఆశించారు. అయితే ఆయన్ను కాదని కాకర్ల సురేష్‌కు అధిష్టానం ఖరారు చేసింది. ఈ తరుణంలో సురేష్‌కు సహకరించేదిలేదని కలిగిరిలోని తన క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో బొల్లినేని తేల్చిచెప్పారు. పైగా తన గొంతును చంద్రబాబు కోశారంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన బొల్లినేని.. అధినేత ముఖం చూసేందుకు సైతం ఇష్టపడలేదు. దీంతో చంద్రబాబు ఆదేశాల మేరకు బొల్లినేనితో బీద రవిచంద్ర రాయబారం నడిపి ఆయన వద్దకు తీసుకెళ్లారు. నచ్చజెప్పి జాతీయ ఉపాధ్యక్షుడిగా నియమించారు. బొల్లినేనితో కలిసి నియోజకవర్గంలో పనిచేయాలని కాకర్లకు సూచించినా, వారి మధ్య సఖ్యత కుదరలేదు.

బొల్లినేని వర్గీయులకు నో ఎంట్రీ..!

చాలా మంది బొల్లినేని అనుచరులు అలకబూని కాకర్ల వద్దకు రాలేదు. దీంతో బొల్లినేని, వారి అనుచరులను పట్టించుకోకుండానే కాకర్ల ప్రచారం చేయసాగారు. ఈ తరుణంలో కొంతమంది బొల్లినేని అనుచరులు ప్రచారానికి ఆయన్ను ఆహ్వానించాలని కాకర్లకు సూచించారు. బొల్లినేనిని కలిసేందుకు కాకర్ల చేసిన యత్నాలు ఫలించలేదు. పైగా వింజమూరులో చంద్రబాబు నిర్వహించిన ప్రజాగళం సభకు బొల్లినేని డుమ్మా కొట్టడంతో ఆయన్ను పూర్తిగా పక్కనబెట్టాలని కాకర్ల నిర్ణయించుకున్నారు. ఇటీవల జరిగిన ఆత్మీయ సమావేశాల్లోనూ బొల్లినేని అనుచరుల్లో కొందరికి తగిన ప్రాధాన్యమివ్వలేదు. ఈ పరిణామాల నేపథ్యంలో తన అనుచరులతో రేపో..మాపో బొల్లినేని సమావేశం నిర్వహించి భవిష్యత్తు కార్యాచరణపై నిర్ణయం తీసుకోనున్నారని సమాచారం.

క్లుప్తంగా

కరేడు పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

ఉలవపాడు: మండల పరిధిలోని కరేడు గ్రామ పంచాయతీ గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శి కేఎస్ చక్రవర్తిని పంచాయతీరాజ్ శాఖ ఉన్నత ధికారులు సస్పెండ్ చేశారని ఎంపీడీఓ విజయ కుమారి శుక్రవారం తెలిపారు. సమాచార హక్కు చట్టం దరఖాస్తులపై సక్రమంగా స్పం దించకపోవడం, ఇతర ఫిర్యాదుల నేపథ్యంలో చక్రవర్తిపై ఈ చర్యలు తీసుకున్నట్లు ఉత్తర్వులు అందాయని ఆమె తెలియజేశారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు



వాహనాన్ని తనిఖీ చేస్తున్న తహసీల్దార్, పోలీసు అధికారులు

సైదాపురం: ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలు సహకరించాలని తహసీల్దార్ ప్రవీణ్‌కు మార్ కోరారు. ఆయన శుక్రవారం ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులతో కలిసి సైదాపురంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ రూ.50 వేలకు మించి నగదు తరలిస్తే తగిన రసీదులు ఉండాలన్నారు. లేకుంటే నగదును సీజ్ చేస్తామని పేర్కొన్నారు. అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

నృసింహుని సేవలో కలెక్టర్

రాపూరు: మండలంలోని పెంచలకోనలోని పెనుశిల లక్ష్మీనరసింహస్వామి, ఆదిలక్ష్మీదేవి, ఆంజనేయస్వామిని శుక్రవారం కలెక్టర్ హరినారాయణన్ దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి మూడు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.

కండలేరులో 7.996 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో శుక్రవారం నాటికి 7.996 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్ రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగకు 250 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, లోలెవల్ కాలువకు 10 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

బాబు దుర్మార్గం వల్లే వృద్ధులకు ఇబ్బందులు

నాయుడుపేట టౌన్: 'చంద్రబాబు దుర్మార్గంగా వ్యవహరించడం వల్లే వృద్ధులు ఇబ్బందుల పడుతున్నారు. వారి ఉసురు టీడీపీకి తగలకుండా పోదు' అని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజలకు మంచి చేయాలనే తలంపుతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. వారి సేవలు గిట్టక చంద్రబాబు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయించడంతోనే పక్కన పెట్టారన్నారు. జూన్‌లో మళ్లీ వలంటీర్ల సేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు.

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు



బ్రాయిలర్ (లైవ్)	: 158
లేయర్ (లైవ్)	: 90
బ్రాయిలర్ చికెన్	: 274
బ్రాయిలర్ స్కిన్‌లెస్	: 300
లేయర్ చికెన్	: 153

నిమ్మ ధరలు (కిలో)



పెద్దవి	: రూ.70
సన్నవి	: రూ.60
పండ్లు	: రూ.24

టీడీపీకి గుణపాఠం చెప్పడం ఖాయం

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి

తోటపల్లిగూడూరు: వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్పడం ఖాయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. మండలంలోని ఇస్కపాళెం పంచాయతీ చెందిన 40 టీడీపీ కుటుంబాలు శుక్రవారం నెల్లూరులోని మంత్రి నివాసంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. వారికి ఆయన కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ అవినీతి, అరాచాలకు కేరాఫ్ అయిన సర్వేపల్లి టీడీపీ అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని నియోజకవర్గం నుంచి శాశ్వతంగా సాగనంపాలని పిలుపునిచ్చారు. ఆయన వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ధాన్యం వ్యాపారుల దగ్గర ముడుపులు తీసుకుని రైతులకు అన్యాయం చేశాడన్నారు. వారంతా సోమిరెడ్డిని తరిమి కొట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. నీరు చెట్టు, రైతు రథం పథకాల్లో అంతులేని అవినీతికి పాల్పడ్డ టీడీపీ అభ్యర్థిని ఓడించాలన్నారు. ఆయన నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. ప్రస్తుతం గ్రామాల్లో తిరగలేక ఉనికి కాపాడుకునేందుకు టీడీపీ వాళ్లకే కండువాలు కప్పుతూ డ్రామాలు చేస్తూ చందాలు దండుకుంటున్నాడని విమర్శించారు. సోమిరెడ్డి పనైపోయిందన్నారు. తనకు 50వేల పైచిలుకు మెజార్టీ వస్తుందని కాకాణి ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు మలిశెట్టి శేఖర్, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



నివాళులర్పిస్తున్న విజయసాయిరెడ్డి, ఆదాల

ఆదర్శప్రాయుడు జగ్జీవన్‌రామ్

- వైఎస్సార్‌సీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి

నెల్లూరు(దర్గామిట్ట): 'బాబూ జగ్జీవన్‌రామ్ దేశానికి ఎంతో సేవ చేశారు. ఆయన అందరికీ ఆదర్శప్రాయుడు' అని వైఎస్సార్‌సీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి అన్నారు. జగ్జీవన్‌రామ్ జయంతిని శుక్రవారం నగరంలోని రామ్మూర్తినగర్‌లో ఉన్న క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రూరల్ అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి, మేయర్ స్రవంతి, నాయకులు మలిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మలిరెడ్డి కోటారెడ్డి, మాలెం సుధీర్‌కుమార్‌రెడ్డి, మల్లు సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆదరించండి.. అండగా ఉంటా



పార్టీలో చేరిన వారితో ఆదాల ప్రభాకర్‌రెడ్డి

- వైఎస్సార్‌సీపీ నెల్లూరు రూరల్ అభ్యర్థి ఆదాల

నెల్లూరు సిటీ: 'వచ్చే ఎన్నికల్లో రూరల్ నియోజకవర్గ ప్రజలు ఆదరించాలి. సమస్యలను పరిష్కరించి వారికి అండగా ఉంటా' అని వైఎస్సార్‌సీపీ నెల్లూరు రూరల్ అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. రూరల్ పరిధిలోని పలు ప్రాంతాల నుంచి యువకులు శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఆదాల కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో షేక్ సల్మాన్, హకీం, రాజేష్, అల్తాఫ్, సూర్య తదితరులున్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు అందరం కష్టపడి పనిచేద్దామని ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనకు ఆకర్షితులై పార్టీలో చేరుతుండడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటేశ్వరరెడ్డి, రైల్వే బోర్డు సభ్యుడు స్వర్ణా వెంకయ్య, మైనార్టీ నాయకులు ఉమర్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు



ధ్రువీకరణపత్రాన్ని చూపుతున్న చిన్నారి

కందుకూరు రూరల్: ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో కలగొట్ల హస్మి అనే చిన్నారి చోటు సంపాదించింది. కందుకూరు పట్టణంలోని కోవూరు రోడ్డులో నివాసం ఉంటున్న కలగొట్ల నాయబ్ రసూల్, సమీరా దంపతుల కుమార్తె హస్మి వయసు ఐదు సంవత్సరాల ఏడు నెలల 21 రోజులు. దేశంలోని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల రాజధానుల పేర్లు 25 సెకండ్లలో చెప్పడం పూర్తి చేసి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకుంది. చిన్నారికి గోల్డ్ మెడల్, ఐడీ కార్డు, సర్టిఫికెట్‌ను ఆ సంస్థ పంపింది. అదే విధంగా ఈ చిన్నారి ఆసియా బుక్ ఆఫ్ రికార్డుల్లో కూడా చోటు సంపాదించింది. కేవలం 20 రోజుల్లో హస్మి నేర్చుకున్నట్లు తల్లిదండ్రులు శుక్రవారం తెలిపారు. నాయబ్ రసూల్ బ్యాంక్ ఉద్యోగి. సమీరా గృహిణి.

ముగిసిన త్యాగరాజ స్మరణోత్సవాలు



విద్యాకల్యాణరామన్ గాత్ర కచేరి

నెల్లూరు(బృందావనం): పురమందిరంలో వారం రోజులుగా భిక్షాటనా పూర్వక శ్రీత్యాగరాజస్మరణోత్సవ సభ ఆధ్వర్యంలో జరుగుతున్న 59వ స్మరణోత్సవాలు శుక్రవారం రాత్రి పూర్తయ్యాయి. వివిధ ప్రాంతాలకు చెందిన ప్రముఖ సంగీత విద్వాంసులు, ఔత్సాహిక గాయకులు, కళాకారులు త్యాగరాజ స్వామిని స్మరిస్తూ గాత్ర కచేరీలు చేశారు. స్మరణోత్సవాల ముగింపు సందర్భంగా చెన్నైకి చెందిన సంగీత విద్వాంసులు విద్యాకల్యాణరామన్ గాత్ర కచేరి వీనులవిందుగా సాగింది. రాహుల్ రవిచంద్రన్ (వయోలిన్), బాలాజీ (మృదంగం), మైసూరు ఎం.గురురాజ్ (మోర్సింగ్) వాయిద్య సహకారం అందించారు. వాణి భాగవతారిణిచే సీతారామ కల్యాణం హరికథా గానం, జె.సాయిరాం భాగవతార్‌చే అన్నమయ్య చరిత్ర హరికథా గానం వీనుల విందుగా సాగింది. అనంతరం సాయంత్రం 4 నుంచి రాత్రి 7 గంటల వరకు స్థానిక ఔత్సాహిక సంగీత కళాకారులచే గాత్ర కచేరీలు నిర్వహించారు. కార్యక్రమాలను స్మరణోత్సవ సభ కమిటీ అధ్యక్ష, శాశ్వత కార్యదర్శులు చతుర్వేదుల శ్రీరామమూర్తి, ఎనమండ్ర నాగదేవి ప్రసాద్, సభ్యులు పర్యవేక్షించారు. శనివారం మధ్యాహ్నం 12 గంటలకు పురమందిరం ప్రాంగణంలో అన్నప్రసాద వితరణ జరుగుతుందని వారు తెలిపారు.

నేడు కందుకూరుకు సీఎం వైఎస్ జగన్ రాక

- ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు

కందుకూరు: ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నిర్వహిస్తున్న మేమంతా సిద్ధం బస్సు యాత్ర శనివారం కందుకూరు నియోజకవర్గంలో జరుగుతుంది. గుడ్లూరు మండలం ఏలూరుపాడు వద్ద యాత్ర ప్రవేశించనుంది. జాతీయ రహదారి వెంట కొనసాగుతుంది. ఉలవపాడు మీదుగా సింగరాయకొండ జంక్షన్ వరకు యాత్ర నిర్వహిస్తారు. అక్కడి నుంచి కనుమళ్ల, ఓగూరు మీదుగా కందుకూరు పట్టణంలోకి బస్సు యాత్ర ప్రవేశించనుంది. గాయత్రి కాలేజీ, కోటారెడ్డి హాస్పిటల్ సెంటర్, చర్చి సెంటర్ మీదుగా పోస్టాఫీస్ సెంటర్, కనిగిరి రోడ్డు, డిపో సెంటర్, అయ్యప్పస్వామి గుడి సెంటర్, దూబగుంట వరకు కొనసాగనుంది. ఈ సందర్భంగా కందుకూరులో ముఖ్యమంత్రికి భారీ ఎత్తున స్వాగతం పలికేందుకు అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే బస్సుయాత్ర జరిగిన ప్రాంతాల్లో ప్రజల నుంచి విశేషమైన స్పందన వస్తోంది. దీంతో పట్టణంలో ముఖ్యమంత్రికి ప్రజల నుంచి పెద్ద ఎత్తున ఆదరణ లభిస్తుందని అంచనా వేస్తున్నారు.

సభను జయప్రదం చేయండి

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కావలిలో శనివారం నిర్వహించనున్న మేమంతా సిద్ధం సభను జయప్రదం చేయాలని వైఎస్సార్‌సీపీ కందుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు. కావలి సభ అనంతరం కందుకూరు నియోజకవర్గంలోకి బస్సు యాత్ర ప్రవేశిస్తుందన్నారు. పట్టణంలో పెద్ద ఎత్తున స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ఐదేళ్ల సంక్షేమ పాలనలో జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజలకు ఎంతో మేలు చేశారన్నారు. ప్రజలు తరలి వచ్చి ముఖ్యమంత్రి బస్సు యాత్రను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

పోయిరా చెల్లీ!

- ముగిసిన ముత్యాలమ్మ జాతర
- అట్టహాసంగా నిమజ్జనం



నిమజ్జనానికి తరలివెళ్తున్న పోలేరమ్మ

చిల్లకూరు: ఏడాదికి ఒకసారి వచ్చే పోలేరమ్మ తన అక్క ముత్యాలమ్మకు వెళ్లి వస్తానని పలకరించే సన్నివేశాన్ని గణాచారి రక్తికట్టించారు. ఈ ఘటాన్ని భక్తులు తన్మయత్వంతో తిలకించి పులకించిపోయారు. ఈ సందర్భంగా అక్కా పోయి వస్తానే..! అంటూ పోలేరమ్మ అంటుండగా.. వచ్చే ఏడాది మళ్లీరా చెల్లీ..! అని ముత్యాలమ్మ పలికినట్లు గణాచారి చెప్పడంతో అక్కడున్న భక్తులు పోలేరమ్మ తల్లికి జై.. అంటూ నినాదాలు చేశారు. అనంతరం గుడి వెనుక ఉన్న ద్వారంలో నుంచి పోలేరమ్మను ముత్యాలమ్మ ఆలయానికి కొంత దూరంలో ఉన్న జీడిమామిడి చెట్టు వద్దకు తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. దీంతో ముత్యాలమ్మ జాతర శుక్రవారం అట్టహాసంగా ముగిసింది. అమ్మవారి దర్శనానికి భక్తులు క్యూ కట్టారు. పోలేరమ్మకు మూడురోజుల పాటు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. శుక్రవారం వేకువజామున అమ్మవారికి ఏడు కుండల్లో వండిన అన్నం కుంభం పోశారు. అలాగే గణాచారికి ఊయలు సేవ నిర్వహించారు. గ్రామంలోని పెద్దలు అక్కడ పోలేరమ్మ కథను ఆసాదుల ద్వారా వినిపించారు. తర్వాత పొలి అన్నం గ్రామ శివారు ప్రాంతాలలో చల్లారు. చివరగా అమ్మవారి గుడి వద్దకు రాగానే పోలేరుతల్లి.. కరుణించమ్మా.. జై పోలేరు.. అంటూ కేకలు వేస్తుండగా అమ్మవారి విగ్రహాన్ని తలపై మోసుకుంటూ గ్రామంలో ఊరేగింపుగా బయలు దేరారు. గంగమిట్ట మీద నుంచి పోలేరమ్మ తల్లిని నిమజ్జనం చేసేందుకు తీసుకెళ్తుండగా గణాచారి నుంచి అనుమతి తీసుకున్నారు. పోలేరమ్మ నిమజ్జనానికి వెళ్లే మార్గంలో మహిళలు సంతానం కోసం వరపడ్డారు. వారిపై నుంచి గణాచారి నడిచి వెళ్లారు.



హుండీల్లోని కానుకలను లెక్కిస్తున్న బ్యాంకు సిబ్బంది

రూ.59.22 లక్షల రాబడి

తూర్పుకనుపూరులో నాలుగు రోజులుగా నిర్వహించిన ముత్యాలమ్మ జాతరలో భక్తులు హుండీల్లో సమర్పించిన కానుకల ద్వారా రూ.39,87,837 ఆదాయం వచ్చినట్లు ఈఓ నవీన్‌కుమార్ తెలిపారు. ఆలయంలో శుక్రవారం హుండీలోని కానుకలు, టికెట్ల ద్వారా వచ్చిన నగదును లెక్కించారు. టికెట్ల ద్వారా రూ.11,05,000, హుండీల ద్వారా రూ.28,82,837, అలాగే భక్తులు సమర్పించిన 235 దున్నపోతులను వేలం వేయగా రూ.19.35 లక్షలు వచ్చినట్టు వెల్లడించారు. దేవదాయ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాసబాబు, దినేష్, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

దేశం నిశ్శబ్దంగా ఒక ముఖ్యమైన జనాభా మార్పుకు గురవుతోంది.
ఇండియా ఏజింగ్ రిపోర్ట్ 2023 ప్రకారం దేశ జనాభాలో 60 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు గల వారు దాదాపు 15 కోట్ల మంది ఉన్నారు.
ఈ సంఖ్య 2050 నాటికి రెట్టింపు అయ్యే అవకాశం ఉంది.
సంతానోత్పత్తి రేటు తగ్గడం, అందుబాటులోకి వచ్చిన చికిత్సా విధానాల వల్ల భారతదేశ జనాభాలో వృద్ధుల వాటా నిశ్శబ్దంగా పెరుగుతోంది.
అయితే, దీనికి తగినట్టుగా వారి ఆర్థిక శక్తి పెరగడం లేదు.
ఫలితంగా వృద్ధులు సొంత కుటుంబాల నుంచే ఈసడింపులకు, వేధింపులకూ గురవుతున్నారు.
వృద్ధుల జీవితం భరోసాగా గడవడం ఎలా?!



సీనియర్ సిటిజన్స్‌కు భరోసా ఏది?



పాశ్చాత్య దేశాల మాదిరి కాకుండా భారతదేశంలోని 40 శాతం మంది వృద్ధులు అత్యంత పేదరికంలో ఉన్నారు. 60 నుంచి 80 ఏళ్ల వయసులో ఉన్న మహిళలు ఆర్థిక, ఇతర అవసరాల కోసం వారి కుటుంబాలపై పూర్తిగా ఆధారపడి ఉన్నారు. గ్రామీణ వృద్ధులు కుల, వర్గ ఆధారిత వివక్షకూ గురవుతున్నారు.

గ్రామాల్లో పెను సవాల్!

నగరాలలో ఉండే సీనియర్ సిటిజన్స్ జీవితాలతో పోల్చితే గ్రామాల్లో వారి పరిస్థితి దయనీయంగా ఉంది. వీరు కనీస సౌకర్యాలు కూడా లేకుండా జీవిస్తున్నారు. మన ఆరోగ్య విధానం సాధారణంగా మాతా, శిశు సంరక్షణపైనే ఉంటుంది. వృద్ధుల సంరక్షణకు అంతగా ప్రాధాన్యత ఇవ్వడం లేదు. గ్రామీణ వృద్ధులలో ప్రత్యేకించి మహిళలు ఆర్థిక, అవసరాల కోసం వారి కుటుంబాలపై పూర్తిగా ఆధారపడుతున్నారు. మన దేశంలో వృద్ధుల సంరక్షణ ఎక్కువ భాగం వారి పిల్లలు చూసుకోవడం ఆనవాయితీ. అయితే, కాలంతో పాటు ఈ విధానాలూ వేగంగా మారుతున్నాయి.

పిల్లల వలస..

పెరుగుతున్న ఒంటరితనం

విద్య, ఉద్యోగాల కోసం పిల్లలు వలసలు వెళ్లడం, ఉమ్మడి కుటుంబం వ్యవస్థ విచ్ఛిన్నం కావడం, వృద్ధుల సంరక్షణను ప్రశ్నార్థకంగా మార్చింది. నివేదికల ప్రకారం 60 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వ్యక్తులలో 6 శాతం మంది ఒంటరిగా జీవిస్తున్నారు. 20 శాతం మంది పిల్లలు లేకుండా వారి జీవిత భాగస్వామితో మాత్రమే జీవిస్తున్నారు. ఈ సంఖ్య భవిష్యత్తులో గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. తక్కువ ఆదాయ కుటుంబాలలో వృద్ధుల ఆరోగ్య అవసరాలు ఆర్థికంగా భరించలేనంత భారంగా మారుతున్నాయి. భారతదేశంలో వృద్ధులపై వేధింపుల కేసులు కూడా క్రమంగా పెరుగుతున్నాయి. 'హెల్ప్ ఏజ్ ఇండియా' నివేదిక ప్రకారం 25 శాతం మంది పెద్దలు తమ సొంత కుటుంబాల ద్వారా వేధింపులకు గురవుతున్నారు.

సామాజిక భద్రత

హెల్ప్ ఏజ్ ఇండియా సూచనల మేరకు..

- దేశంలో వృద్ధుల కోసం అధికారిక సంస్థాగత సంరక్షణలో పెట్టుబడులను పెంచాల్సిన అవసరం ఉంది. పటిష్టమైన పెన్షన్, సామాజిక భద్రతా వ్యవస్థ, మెరుగైన ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలను అందించడం ద్వారా వారి కుటుంబ సభ్యులపై వృద్ధులు ఆధారపడటం తగ్గించవచ్చు.
- దాదాపు 33 శాతం మంది వృద్ధ స్త్రీలకు ఎటువంటి ఆదాయం లేదు. 11 శాతం మందికి మాత్రమే పెన్షన్ ద్వారా ఆదాయం వస్తోంది. 16.3 శాతం మంది సామాజిక పెన్షన్ పొందుతున్నారు. సీనియర్ కేర్ సంస్కరణలపై ఇటీవల 'నీతి అయోగ్' సమర్పించిన ఓ నివేదిక ప్రకారం వృద్ధుల ఆర్థిక సాధికారతను నిర్ధారించడానికి ప్రభుత్వ నిధుల కవరేజీని పెంచడం, తిరిగి పని నైపుణ్యాలవైపు మళ్లించడం, తప్పనిసరి పొదుపు ప్రణాళికలు, రివర్స్ మార్టిగేజ్ మెకానిజమ్స్, పన్ను, జీఎస్టీ సంస్కరణల వంటి అనేక చర్యలు చేపట్టాలని పేర్కొంది.
- ఎటువంటి ఆస్తులు, ఆదాయం లేకుండా ఉన్నవారి అవసరాలకు అనుగుణంగా సంపూర్ణ వృద్ధాప్య సంరక్షణ నమూనాను అభివృద్ధి చేయాల్సి ఉంటుందనేది మరో సూచన.

నలుగురు కలిసి ఉంటే ఎంతో మేలు..

వృద్ధులైనా డబ్బున్నవారి పరిస్థితి బాగానే ఉంది. డబ్బులేని వారే జీవచ్ఛవాలుగా బతుకీడుస్తున్నారు.

- వృద్ధులకు ఓల్డేజ్ హోమ్స్ తప్ప మరో మార్గం లేదు. ఫుడ్ పెల్లర్ ఈ రెండే ఇస్తుంది. కానీ, ఎమోషనల్‌గా ఒంటరితనం ఫీలవుతుంటారు. అందుకే, రీ మ్యారేజ్ ద్వారా మేం ఒక సొల్యూషన్ చూపిస్తున్నాం. లేదంటే, ఒంటరిగా ఉన్న వృద్ధులు ప్రమాదాలకు, దోపిడీలకు గురవుతున్నారు. ఇలాంటప్పుడు నలుగురు వృద్ధులు కలిసి ఒక చోట ఉండవచ్చు. దీని వల్ల ఒంటరితనం పోగొట్టుకోగలుగుతారు.
- అప్పడాలు, వడియాలు వంటివి చేసి, వ్యాపారం చేసుకోవచ్చు. కానీ, 70 ఏళ్ల వయసులో ఏ పనీ చేయడానికి ఓపిక ఉండదు. పెట్టింది తినడం తప్ప ఏ రకమైన ఫిజికల్ స్ట్రెయిన్ పడలేరు. అందుకని, రూమ్మేట్స్ లాగా కలిసి ఉండాలి. అక్కడ చిన్న చిన్న కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవచ్చు. ఇండోర్‌గేమ్స్, స్థానిక పర్యాటక స్థలాలు చూసి రావచ్చు.
- యువత పట్టించుకోదు, మధ్య వయసువారికి కుటుంబ సమస్యలు. సీనియర్ సిటిజన్స్ పట్ల ఎవరికీ జాలి, దయ ఉండదు. వృద్ధులకు ఇచ్చే ఆత్మీయ స్పర్శను ఎంతో ఓదార్పుగా ఫీలవుతారు.
- రాజకీయ వర్గం తరచుగా యువ జనాభాను ఆర్థిక ఆస్తిగా పేర్కొంటుంది. పెరుగుతున్న వృద్ధ జనాభాకు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ, ఆర్థిక, సామాజిక మద్దతును అందించడానికి అంతగా ఆసక్తి చూపదు. ఏ రకమైన ఆదాయం లేనివారికి ప్రభుత్వమే వారికో దారి చూపించాల్సి ఉంటుంది. ప్రభుత్వం పెన్షన్ రూపేణ వచ్చే వనరుతోనూ నలుగురు కలిసి ఉండవచ్చు.



– ఎస్.ఎమ్.రాజేశ్వరి, తోడు నీడ స్వచ్ఛంద సంస్థ, హైదరాబాద్

సెక్స్–ట్రాఫికింగ్ సర్వైవర్స్‌కు అండగా నిలబడి వారికి ఒక దారి చూపుతోంది రుచిర గుప్తా. యాంటీ–ట్రాఫికింగ్ యాక్టివిస్ట్, యూఎస్ అడ్వైజర్, విజిటింగ్ ప్రొఫెసర్, 'అప్నే ఆప్' కో–ఫౌండర్, రైటర్ రుచిర ఎందరో బాధితులకు అక్కగా, అండగా నిలబడింది.

చీకటి కూపం నుంచి వెన్నెల దారుల్లోకి



రుచిర

యువ జర్నలిస్ట్‌గా రుచిర గుప్తా నేపాల్‌కు వెళ్లింది. 'సహజ వనరులను గ్రామాలు ఏ రకంగా ఉపయోగించుకుంటున్నాయి' అనే అంశంపై కథనాలు రాయడానికి ఎన్నో గ్రామాలకు వెళ్లింది. సహజవనరులకు సంబంధించిన సమాచారం మాట ఎలా ఉన్నా చాలా గ్రామాల్లో వినిపించిన మాట....

'మా ఊళ్లో కొందరు అమ్మాయిలు కనిపించడంలేదు. వారి ఆచూకి తెలియడం లేదు' మారుమూల హిమాలయ కుగ్రామం అయిన సిందుపాల్‌చోక్‌లో పేకాట ఆడుతున్న వారిని అమ్మాయిల అదృశ్యం గురించి అడిగింది రుచిర.

'వాళ్లు ముంబైలో ఉన్నారు' అని అసలు విషయం చెప్పారు వాళ్లు.

నేపాల్ నుంచి మన దేశానికి వచ్చిన తరువాత ముంబైలోని రెడ్‌లైట్ ఏరియా కామాటిపురాకు వెళ్లింది రుచిర. అక్కడ చిన్న చిన్న గదుల్లో అమ్మాయిలు బంధించి ఉండటాన్ని గమనించింది. బాధగా అనిపించింది. అయితే ఆమె బాధ దగ్గరే ఆగిపోలేదు. ' వారికోసం ఏదైనా చేయాలి' అని మనసులో గట్టిగా అనుకుంది.

నేపాల్ గ్రామాల నుండి ముంబైలోని వ్యభిచార గృహాలకు యువతులు, బాలికల అక్రమ రవాణాను బహిర్గతం చేయడానికి కెనడియన్ బ్రాడ్ కాస్టింగ్ కార్పొరేషన్ కోసం 'ది సెల్లింగ్ ఆఫ్ ఇన్నోసెంట్స్' అనే డాక్యుమెంటరీ తీసింది.

ఈ డాక్యుమెంటరీ కోసం ఎంతోమంది అమ్మాయిలతో మాట్లాడింది. వారు చీకటికూపాల్లో చిక్కుకుపోవడానికి ప్రధాన కారణం...కటిక పేదరికం. ఈ డాక్యుమెంటరీ చేస్తున్నప్పుడు ఆమెపై హత్యా ప్రయత్నాలు కూడా జరిగాయి. ఒకడు కత్తితో పొడవడానికి వచ్చినప్పుడు అక్కడ ఉన్న మహిళలు తమ ప్రాణాలను పణంగా పెట్టి మరీ ఆమెను రక్షించారు.

అవుట్ స్టాండింగ్ ఇన్వెస్టిగేటివ్ జర్నలిజం కోసం ఇచ్చే ఎమ్మీ అవార్డ్‌ను 'ది సెల్లింగ్ ఆఫ్ ఇన్నోసెంట్స్' గెలుచుకుంది.

అవార్డ్ అందుకుంటున్నప్పుడు చప్పట్ల మధ్య, ప్రకాశవంతమైన దీపాల మధ్య ఆమెకు కనిపించిందల్లా చీకటి కొట్టాలలోని బాధితుల కళ్లు మాత్రమే. 'జర్నలిజంలో నేను మరో మెట్టు పైకి చేరడానికి కాకుండా మార్పుకోసం ఈ డాక్యుమెంటరీ ఉపయోగపడాలని కోరుకున్నాను' అంటుంది రుచిర.

అక్రమ రవాణాపై కఠిన చట్టాలు తీసుకురావడానికి సహాయపడాల్సిందిగా అప్పటి యూఎస్ హెల్త్ అండ్ హ్యూమన్ సర్వీసెస్ సెక్రటరీ డోనా షలాలాతో మాట్లాడింది రుచిర. డోనా ద్వారా ఐక్యరాజ్య సమితి సమావేశంలో తన డాక్యుమెంటరీని ప్రదర్శించడమే కాదు వివిధ దేశాలకు చెందిన 180 మంది ప్రతినిధులతో మాట్లాడింది.

ఇరవై రెండు మంది మహిళలతో కలిసి 'అప్నే ఆప్–ఉమెన్ వరల్డ్ వైడ్' అనే స్వచ్ఛంద సంస్థను ప్రారంభించింది రుచిర గుప్తా. అక్రమ రవాణ నిరోధించడానికి, బాధితులకు అన్ని రకాలుగా సహాయం అందించడానికి ఈ సంస్థ అలుపెరుగని కృషి చేస్తోంది. వ్యభిచారాన్ని'కమర్షియల్ రేప్'గా పిలుస్తున్న 'అప్నే ఆప్' బాధితులకు సంబంధించి విద్య, ఆరోగ్య సంరక్షణ, లైఫ్ స్కిల్స్, చట్టపరమైన రక్షణ, ప్రభుత్వ పథకాలు... మొదలైన వాటిపై దృష్టి పెట్టింది.

ఇప్పటివరకు ఇరవై రెండు వేలమందికి పైగా మహిళలు, బాలికలను వ్యభిచార కూపాల నుంచి బయటికి తీసుకురావడంలో సహాయపడిన రుచిర ఎంతోమంది అమ్మాయిలు చదువుకునేలా చూసింది. సొంత కాళ్ల మీద నిలబడేలా చేసింది.

దేశ, విదేశాలకు చెందిన ఎన్నో ప్రతిష్ఠాత్మక అవార్డ్‌లు అందుకుంది రుచిరా గుప్తా. అయితే వాటి కంటే కూడా చీకటి కూపం నుంచి బయటికి వచ్చిన బాధితుల కంట్లో కనిపించే వెలుగే తనకు అతి పెద్ద అవార్డ్‌గా భావిస్తానంటుంది రుచిర.

ఇంటిప్స్

బూట్ల నుంచి దుర్వాసన రావడానికి ప్రధాన కారణం చెమటతో తడిసిన సాక్స్‌ను అలాగే ఉంచడం, తడీపొడిగా ఉన్న సాక్స్‌ను అలాగే ధరించడం. అందువల్ల సాక్స్ తడిగా కాకుండా చూసుకోవాలి. ● బూట్లను ఉపయోగించిన తర్వాత గాలి ఆడేటట్లు బైట పెట్టాలి. సాక్స్‌ను ఎప్పటికప్పుడు ఉతికేసి ఆరేయాలి. కానీ కొందరు వారం రోజుల పాటు ఒకేజత సాక్స్ లను ధరిస్తారు. దీంతో బూట్లనుంచి భరించలేని దుర్వాసన వస్తుంది. ● ముఖ్యంగా బైటకు రాగానే సాక్స్ తీసి పక్కన పెట్టాలి. మా లేస్‌ను కూడా ఉతికి ఎప్పటికప్పుడు క్లీన్‌గా ఉంచుకోవాలి. వారానికి ఒకసారి మాస్‌ను కూడా శుభ్రంగా కడిగేసుకోవాలి. ఇలా చేస్తే బ్యాక్టీరియా, వైరస్ ఉండవు. ● నిమ్మకాయ తొక్క లేదా కమలా, నారింజ తొక్కల వంటివి బూట్లలో వేస్తే వాటినుంచి చెడువాసన రాదు. అందుకే రాత్రిపూట కొన్ని నిమ్మ/ నారింజ/ కమలా తొక్కలను బూట్లలో వేసి పొద్దున్నే తీసేయాలి. ఇలా చేస్తుంటే బూట్ల నుంచి దుర్వాసన అనేది ఉండదు. ● తడిగా ఉన్న బూట్లలో బేకింగ్ సోడా వేస్తే మంచి ఫలితం ఉంటుంది. ఇది బూట్లలోని తేమను గ్రహించుకుంటుంది. అందుకే మాస్ వాసన వచ్చినప్పుడు బేకింగ్ సోడా వేస్తుండాలి. కొన్నిరకాల డస్టింగ్ పౌడర్‌లు వేసినా దుర్వాసన రాకుండా ఉంటుంది.



టిప్

బఠాణీతొక్క కూడానూ..



పచ్చిబఠాణీ మనకు ఎంతమేలు చేస్తుందో తెలిసిందే. అయితే బఠాణీ పిక్కలు తీసి తొక్కలను పారేస్తుంటాము. కానీ ఈ తొక్కలు మొక్కలు చక్కని పోషకాలు అందిస్తాయి. అందుకే తొక్కలను మిక్సీజార్‌లో వేసి పేస్టు చేయాలి. ఈ పేస్టులో కాసిన్ని నీళ్లు పోసి వడగట్టాలి. ఈ నీటిని గార్డెన్‌లోని మొక్కలకు పోయాలి. ఈ నీరు మొక్కలు మంచి బలవర్థకమైన టానిక్‌లా పనిచేసి చక్కగా పెరిగేందుకు దోహదపడతాయి.

స్ఫూర్తి

సైన్స్‌ను సామాన్యుల దగ్గరికి తీసుకుపోవడానికి 'బెంగళూరు సైన్స్ గ్యాలరీ' ద్వారా ప్రయత్నిస్తోంది జాహ్నవి ఫాల్కి. 'సైంటిఫిక్ స్టోరీ టెల్లర్'గా దేశవిదేశాల్లో పేరు తెచ్చుకున్న జాహ్నవి సైన్స్‌కు సంబంధించిన డాక్యుమెంటరీలు తీసింది. పుస్తకాలు రాసింది.

జాహ్నవి సామాన్య శాస్త్రం



జాహ్నవి ఫాల్కి

తెలుసుకోవాలంటే మనం మొదట ఉండాల్సింది టేబుల్ దగ్గర' అంటున్న జాహ్నవి 'సైన్స్' అనే మెనూ గురించి తెలుసుకోవడానికి 'సైన్స్ గ్యాలరీ' అనే టేబుల్ దగ్గరికి ప్రజలను తీసుకువస్తుంది.

లండన్‌లోని కింగ్స్ కాలేజీ ఫ్యాకల్టీగా పనిచేసిన జాహ్నవి 2018లో 'బెంగళూరు సైన్స్ గ్యాలరీ' ఫౌండింగ్ మెంబర్‌గా నియమితురాలైంది.

ఉరుకుల పరుగుల పోటీ ప్రపంచానికి కాస్త దూరంగా... సృజనాత్మకంగా ఆలోచించేలా, సైన్స్‌కు దగ్గరయ్యేలా యువతను ఆకట్టుకోవడానికి 'బెంగళూరు సైన్స్ గ్యాలరీ' ద్వారా ప్రయత్నిస్తోంది జాహ్నవి.

'మ్యూజియం' వాతావరణం ఆమెకు కొత్త కాదు. 'సైన్స్ మ్యూజియం లండన్' ఎక్స్‌టర్నల్ క్యురేటర్‌గా పనిచేసి ఎన్నో అనుభవాలను సొంతం చేసుకుంది.

'మా టార్గెట్ ఆడియెన్స్ పదిహేనేళ్ల పైబడిన వారు అయినప్పటికీ అండర్ గ్రాడ్యుయేట్‌లు, పోస్ట్ గ్రాడ్యుయేట్‌లపై కూడా దృష్టి సారిస్తాం. అంతరిక్షానికి సంబంధించి సమకాలీన, భవిష్యత్ విషయాలపై దృష్టి పెట్టేలా గ్యాలరీ తోడ్పడుతుంది' అంటుంది జాహ్నవి.

శాస్త్రీయ విషయాలతో యువత మమేకం కావడానికి డిజిటల్ ఎగ్జిబిషన్ ద్వారా ప్రయత్నిస్తోంది జాహ్నవి. 'బ్రేకింగ్ ది వాల్స్ బిట్వీన్ సైన్స్ అండ్ కల్చర్' శీర్షికతో నిర్వహించిన ఆన్‌లైన్ సైన్స్ గ్యాలరీకి కూడా మంచి స్పందన వచ్చింది.

ఇన్ఫోసిస్ సైన్స్ ఫౌండేషన్ జాహ్నవిని హ్యూమానిటీస్ విభాగంలో 'ఇన్ఫోసిస్ ప్రైజ్'తో సత్కరించింది.

సైన్స్‌ను జాహ్నవి అర్థం చేసుకున్న కోణాన్ని, చేపడుతున్న కార్యక్రమాలను ఇన్ఫోసిస్ సైన్స్ ఫౌండేషన్ ప్రశంసించింది.

'అడగడం' 'తెలుసుకోవడం' అనే ప్రక్రియ జాహ్నవికి ఎంతో ఇష్టమైనది. ఆమెకు బాగా నచ్చే మాట... రైట్ క్వశ్చన్. రిసెర్చ్ వర్క్ నుంచి కెరీర్‌కు సంబంధించి డైరెక్షన్‌ను మార్చుకోవడం వరకు 'రైట్ క్వశ్చన్' అనేది ఆమెకు ఎంతో ఉపయోగపడింది. అమెరికాలోని జార్జియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరకు తీసుకెళ్లింది. అక్కడ భారతదేశ శాస్త్ర సాంకేతిక చరిత్రను అధ్యయనం చేసింది.

ఆ చరిత్రపై బాగా ఇష్టాన్ని పెంచుకుంది.

తాను తెలుసుకున్న విషయాలను, తన అభిప్రాయాలను నలుగురితో పంచుకోవడానికి వివిధ మాధ్యమాలను ఎంచుకుంది.

'బాంబే యూనివర్శిటీ'లో సివిక్స్ అండ్ పొలిటిక్స్ చదువుకున్న జాహ్నవి 'జార్జియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ'లో సైన్స్ అండ్ టెక్నాలజీ హిస్టరీలో డాక్టరేట్ చేసింది. సామాజిక శాస్త్రాల అధ్యయనం ద్వారా సామాజిక కోణంలో సైన్స్‌ను అర్థం చేసుకుంది.

ఆమె మాటల్లోనే చెప్పాలంటే 'సైన్స్ అనేది ఒంటరి కాదు'

సైన్స్‌ను ప్రభావితం చేసే అంశాలు సమాజంలో ఎన్నో ఉంటాయి. ఆ అంశాలకు సైన్స్‌కు మధ్య ఉండే అంతః సంబంధాన్ని లోతుగా అధ్యయనం చేసింది.

'ఆటోమిక్ స్టేట్: బిగ్ సైన్స్ ఇన్ ట్వంటీయత్ సెంచరీ ఇండియా సైన్స్' పుస్తకం జాహ్నవికి ఎంతో పేరు తెచ్చింది. 'కీ కాన్సెప్ట్స్ ఇన్ మోడ్రన్ ఇండియన్ స్టడీస్'కు కో–ఎడిటర్‌గా వ్యవహరించింది. 'సైక్లో ట్రాన్' పేరుతో సైన్స్ డాక్యుమెంటరీ తీసింది. సైంటిఫిక్ ఇన్‌స్ట్రుమెంట్స్ ద్వారా కథలు చెప్పడం తనకు ఇష్టమైన పని.

'మెనూ గురించి

● నీటి పంట


షెల్ఫ్‌లో పండిద్దాం



శరవణన్



శరవణన్ తాత సేంద్రియ సేద్యం చేశాడు, తండ్రి కెమికల్ ఫార్మింగ్ వెంట పరుగెత్తి దిగుబడి పెంచాడు. ఆ పరుగునే వారసత్వంగా అందుకున్న శరవణన్ కూడా 2006 వరకు కొనసాగించాడు. ఆ తర్వాత అతడు తన జీవితానికి తానే పరిశోధకుడయ్యాడు. పంట పొలం నుంచి ఇంటి అల్మరాల వరకు సాగిన ప్రయోగాల్లో మొక్కజొన్నను ఇంటిలోపల అరల్లో నీటితో పండిస్తున్నాడు. శరవణన్ ప్రయోగాలకు మెచ్చిన శాస్త్రీయమైన శాస్త్రవేత్తల సమాఖ్య ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ అతడిని 'ఇన్నోవేటివ్ ఫార్మర్ అవార్డ్'తో సత్కరించింది. శరవణన్ గురించి ఇంకా తెలుసుకోవాలంటే తమిళనాడు, నమక్కల్ జిల్లాలోని 'అరియగౌండమ్ పట్టి' బాట పట్టాల్సిందే.





మట్టిలేని పంట

అది 2005, ప్రభుత్వం వ్యవసాయరంగంలో విప్లవాత్మక మార్పులు చేపడుతూ మైక్రో ఇరిగేషన్ విధానాన్ని తెచ్చింది. డ్రిప్, స్ప్రింక్లర్ సాగును పరిచయం చేసింది. అందుకు అవసరమైన పరికరాలను రాయితీతో ఇచ్చింది. అప్పుడు ఓ తొలి అడుగు వేశాడు శరవణన్. అది తనను గేమ్ చేంజర్‌గా మారుస్తుందని ఊహించలేదతడు. ప్రయోగాత్మకంగా ఆచరణలో పెట్టాలనే ఆలోచన అలా ఉండగానే అతడు అప్పటి వరకు సాగు చేస్తున్న రసాయన ఎరువుల పంటను అంతు చిక్కని తెగులు తినేసింది. కృషి విజ్ఞానకేంద్రాల శిక్షణతో కొత్తపంథాలో నడిచాడతడు. వర్మీ కంపోస్ట్, పంచగవ్య, వేపచెక్క వంటి ప్రయోగాలన్నీ చేశాడు. ఆరు ఎకరాల పొలంలో పసుపు, వేరు శనగ, కూరగాయలు పండించాడు. వీటితో పాటు అక్వాకల్చర్, పాడి, కోళ్ల పరిశ్రమ, బయోగ్యాస్ ప్లాంట్‌లను కూడా నిర్వహించాడు. ఒక వ్యర్థాలు మరొక పంటకు ఎరువుగా మారే విధానాలన్నింటినీ ఏర్పాటు చేశాడు. తనకైతే వ్యవసాయ భూమి ఉంది కాబట్టి పాడి పశువులకు కావలసిన గడ్డికి సమస్య లేదు. పొలం లేని వాళ్లు పాడిపరిశ్రమ మీద ఉపాధి పొందేవారి కోసం ఓ ప్రత్యామ్నాయం ఉండాలనుకున్నాడు. ఆ ప్రయోగంలో భాగంగా హైడ్రోఫోనిక్ కల్చర్ మొదలు పెట్టారు. అంటే నీటితో పంటలు పండించే విధానం అన్నమాట.హైడ్రోఫోనిక్ కల్చర్‌లో కూరగాయలు పండించుకునే వాళ్లు సంబంధిత సామగ్రిని ఇంటి పైకప్పు మీద ఏర్పాటు చేసుకుంటూ ఉంటారు. శరవణన్ అదే ప్రయత్నాన్ని మొక్కజొన్న పంటను ఒక అల్మైరాలో చేసి చూపించాడు. శరవణన్ ప్రయోగాన్ని రైతులకు మోడల్‌గా చూపించింది కృషి విజ్ఞాన్ కేంద్రం. షెల్ఫ్ అరల్లో దశలవారీగా మొక్కజొన్న గింజలను వేస్తూ ఏడాదంతా పాడి పశువులకు పచ్చిగడ్డి అందేలా రూపొందించాడు. రైతులకు సౌకర్యంగా ఉండేటట్లు ఒక కిట్‌ను రూపొందించాడు. అర కేజీ మొక్కజొన్న గింజలతో ఐదుకేజీల గడ్డిని వారం రోజుల్లో సాధించవచ్చు. ఎనిమిదవ రోజు ఆ అరను ఖాళీ చేసి మళ్లీ కొత్తగింజలను వేసుకోవచ్చన్న మాట. ఇంట్లో నాలుగు షెల్ఫులుంటే చాలు రెండు పాడిగేదెల కడుపు నింపే మేత చేతికొస్తుంది.

విజయవంతమైన ప్రయోగాలు చేయాలంటే పెద్ద పెద్ద చదువులు చదివి ఉండాల్సిన అవసరం లేదు, ఆసక్తి, నిరంతర శ్రమ ఉంటే సాధించవచ్చని నిరూపించాడు శరవణన్. అతడు రైతులకు మార్గదర్శనం చేయడంతోపాటు వ్యవసాయ విద్యార్థులకు పాఠ్యాంశం అవుతున్నాడు.